క్లుప్తంగా

నేడు వేంకటేశ్వరస్వామి జన్మనక్షత్ర పూజలు

కపిలేశ్వరపురం: అంగరలోని గోదాదేవి సమేత, వైభవ వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్ర పూజలను శనివారం నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకుడు బాలబాలాజీ తెలిపారు. స్వామికి పంచామృత అభిషేక పూజలకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

అవగాహనతోనే అధిక దిగుబడులు



తణుకువాడలో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న సాత్విక

కాజులూరు: వ్యవసాయ సేద్యంలో రైతులు పంటలకు సోకు పురుగులు, తెగుళ్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని సకాలంలో నిర్మూలించుకుని అధిక దిగుబడులు పొందగలుగుతారని ఒరిస్సా సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ బీఎస్సీ ఫైనలియర్ విద్యార్థిని పితాని సాత్విక అన్నారు. విద్యాభ్యాసంలోని పంటపొలాల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఒరిస్సా సెంచూరియన్ యూనివర్సిటీ విద్యార్థులు శుక్రవారం మండల గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. తణుకువాడలో సాత్విక మట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలు, నీమాస్త్రం తయారీ విధానం దాని ఉపయోగాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక పీఏసీఎస్ చైర్మన్ పి.సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్‌లు దెయ్యాల వెంకటరమణ, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి కల్పిస్తాం



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కె.గంగవరం: గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పని కల్పిస్తామని సర్పంచ్ నానాపరపు కళ్యాణి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ నానాపరపు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అముజూరులో గ్రామంలో పంట కాలువల పూడికతీత పనులకు శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు పెంకే రవిచంద్ర, మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులతో కలసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గతంలో కన్నా ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ పని కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని దీనిలో భాగంగానే పనులు గుర్తించామన్నారు. వేసవి తాపానికి గురికాకుండా ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకుని పని చేసుకోవాలని సూచించారు.

అంగరలో చలివేంద్రం ప్రారంభం



సచివాలయం వద్ద మజ్జిగ అందిస్తున్న సర్పంచ్

కపిలేశ్వరపురం: అంగర సచివాలయం 01 వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యదర్శి కామేశ్వరరావు సమక్షంలో చలివేంద్రాన్ని సర్పంచ్ వాసా కోటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, ఎంపీటీసీ సభ్యులు అద్దాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

18 నుంచి బాప్టిస్ట్ క్రైస్తవ రక్షణ సువార్త సంగీత పండగలు

కపిలేశ్వరపురం: మండలంలోని పడమర ఖండ్రిక గ్రామంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఈ నెల 18 నుంచి క్రైస్తవ రక్షణ సువార్త సంగీత పండగలు నిర్వహించనున్నట్టు చర్చి పాస్టర్ జి.రూబెన్ శుక్రవారం తెలిపారు. 18 నుంచి 21 వరకూ సాయంత్రం 6 గంటలకు నిర్వహించే కార్యక్రమాల్లో క్రైస్తవ ప్రబోధకులు విలియమ్స్, వి.స్టీవెన్, పాల్ ఇమ్మానుయేల్, జెఫన్యాశాస్త్రి ప్రసంగిస్తారన్నారు. జేకే క్రిస్టఫర్, ఆకుమర్తి డానియేల్, షారోస్, ఫిలిప్, లిల్లియన్, నిస్సీజాన్, ప్రభుభూషన్‌లు క్రైస్తవ గేయాలను ఆలపిస్తారన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

రావులపాలెం: మండలంలోని కొమరాజులంక గ్రామానికి చెందిన గుర్రాల సత్తిబాబు గత కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. పేదరికంతో వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న రావులపాలెం కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు అతడి వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం బాధితుడి ఇంటి వద్దకు వెళ్లి రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందజేసినట్టు సభ్యులు తెలిపారు.

పల్లెపల్లెనా నీలి రంగు జెండాల రెపరెపలు

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు
- పలు చోట్ల అంబేడ్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి వేణు



ద్రాక్షారామలో అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళి అర్పిస్తున్న మంత్రి వేణు, పార్టీ శ్రేణులు

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురం మండలంలోని పల్లెల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నీలి రంగు జెండాలు రెపరెపలాడాయి. రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మండలంలోని పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ద్రాక్షారామలో సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో యువకులు బైక్‌లకు నీలి రంగు జెండాలు ధరించి హల్‌చల్ చేశారు. మండలంలోని గ్రామగ్రామాన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుల సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. మంత్రి వేణు వెంట జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్, వెలంపాలెం సర్పంచ్ టేకుమూడి సుజాత, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ, నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు నరాల ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

గురుకులంలో

మండలంలోని ద్రాక్షారామ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వై.లక్ష్మణకుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ స్ఫూర్తితో విద్యార్థులు క్రమశిక్షణతో, బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని కోరారు.

బార్ అసోసియేషన్‌లో..

రామచంద్రపురం: పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీ మోహన వెంకటరమణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి మాధవీదేవి, జూనియర్ సివిల్ జడ్జి వాణిశ్రీలు కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచారు. అంబేడ్కర్ జీవిత విశేషాలను తెలియజేశారు. అనంతరం విందు భోజనాలను ఏర్పాటు చేశారు. అసోసియేషన్ కార్యదర్శి వాద్రేవు సాయిప్రసాద్, ఉపాధ్యక్షుడు పలివెల సత్యనారాయణ, డీఎస్ఎస్ శర్మ సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో, మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో విద్యా సంస్థల అధినేత జీవీ రావు ఆధ్వర్యంలో, పట్టణంలోని రాజబాబు నగర్, స్టీల్‌విల్‌పేటలలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ బీజేపీ, టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకను మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని సత్యవాడలో జరిగిన జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్, ఎంపీపీ పెట్టా శ్రీనివాస్, సచివాలయాల మండల కన్వీనర్ తోకల శ్రీనివాస్, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, ఎస్సీ నాయకులు బత్తుల అప్పారావు, సిద్ధార్థ అంబేడ్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు. కె.గంగవరం బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పలువురు ఆటో యూనియన్ నాయకులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శివల గ్రామంలో సర్పంచ్ అనుసూరి సాయి ఆధ్వర్యంలో, దంగేరులో ఎంపీటీసీ లక్ష్మణ్, సర్పంచ్ కొప్పిశెట్టి రమణ ఆధ్వర్యంలో, అముజూరులో నిర్వహించిన వేడుకల్లో యూత్ సభ్యులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కాజులూరులో..

కాజులూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నూరు శాతం అమలవుతున్నాయని ఆయన ఆశయ సాధనకు జగనన్న పాలన ఎంతగానో దోహదపడుతుందని ఎంపీపీ మాత భారతి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను శుక్రవారం కాజులూరు మండల గ్రామాల్లో ప్రజలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. కాజులూరు మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ మాత భారతి ఆధ్వర్యంలోనూ, గొల్లపాలెం శివారు ఊడావారిపేటలో సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, పార్టీ మండల కార్యదర్శి పోతురాజు బాబూరావు ఆధ్వర్యంలో, ఆర్యావటంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో, గొల్లపాలెం ధనలక్ష్మీపేటలో స్థానిక దళిత యూత్ ఆధ్వర్యంలోనూ, బందనపూడిలో మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి మొకన శ్రీనివాస్ ఆధ్వర్యంలోనూ, మంజేరు, శలపాకలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గుంటూరి అప్పారావు, పోతుల గనిరాజుల ఆధ్వర్యంలో నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి కేక్ కట్ చేసి స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు.



రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో ఆసుపత్రి వైద్యులు



దంగేరు ఎస్సీ కాలనీ వద్ద అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎంపీటీసీ లక్ష్మణ్, సర్పంచ్ రమణ



గొల్లపాలెం ఊడావారిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోంది

రామచంద్రపురం రూరల్: సమాజంలో అసమానతలు రూపుమాపడమే ధ్యేయంగా భారత రాజ్యాంగంలో ప్రాధాన్యం కల్పించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని నరసాపురపుపేటలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన అంబేడ్కర్ షెల్టర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, మైనార్టీ, మహిళల కోసం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి నవరత్నాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించి షెల్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, గ్రామ ఎంపీటీసీ పరమటి జ్ఞానలక్ష్మి, సొసైటీ చైర్మన్ కొప్పిశెట్టి ఏడుకొండలు, గ్రామ పెద్దలు, యూత్ కమిటీ పాల్గొన్నారు.



నరసాపురపుపేటలో అంబేడ్కర్ షెల్టర్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి వేణు

భారతదేశ దార్శనికుడు అంబేడ్కర్

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- నియోజకవర్గ వ్యాప్తంగా దళిత బాంధవుడికి నివాళి

మండపేట: భారతదేశ గొప్ప దార్శనికుడిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చరిత్రలో నిలిచిపోయారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతిని నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తోట పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని రాజ్యాగ నిర్మాతకు నివాళి అర్పించారు. పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, కౌన్సిలర్లు, పలు రాజకీయ పార్టీల నాయకులు, దళిత, ప్రజా సంఘాల నేతలు సామాజిక చైతన్యానికి అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. పట్టణంలోని 7,8,10,11 వార్డుల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయడం ద్వారా ఆయనకు సరైన నివాళి అర్పించాలన్నారు. పట్టణంలోని కార్యక్రమాల్లో కౌన్సిలర్లు మందపల్లి రవికుమార్, కొవ్వాడ బేబీ, శెట్టి కల్యాణి, నాయుడు సౌజన్య, మొండి భవాని, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, నాయకులు పాల్గొన్నారు. ఏడిదలో జెడ్పీటీసీ సభ్యురాలు కుడుపూడి భవాని, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిబాబు, ఆర్బీకే మండల కమిటీ డైరెక్టర్ చిలుకూరి బుజ్జి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, కేశవరంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు అన్నందేవుల కృష్ణారావు, చంద్రమళ్ళ పోతురాజు నివాళి అర్పించారు.

రాయవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.శ్రీనివాసు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ వెంకటరమణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయవరంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పసలపూడి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రగతి రామారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రైసు మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పారిశ్రామికవేత్త చింతా వెంకటరెడ్డి (బాబులు) అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమేశ్వరంలో సర్పంచ్ ఆరిఫ్, ఉప సర్పంచ్ శాకా బుజ్జి, ఎంపీటీసీ కాళ్ల అప్పారావు, సొసైటీ చైర్మన్ నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూర్మాపురంలో సర్పంచ్ చౌటుపల్లి చక్రవేణి, వెంటూరులో సర్పంచ్ వాసంశెట్టి వెంకట్రావు, ఉప సర్పంచ్ సున్న ప్రదీప్‌కుమార్, వైస్ ఎంపీపీ గుబ్బల సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు వాసంశెట్టి విజయకుమార్ రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు.

కపిలేశ్వరపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, సభ్యులు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. తాతపూడి, కపిలేశ్వరపురం, అంగర, పడమర ఖండ్రిక, వెదురుమూడి, వల్లూరు, నేలటూరు, వడ్లమూరు, నిడసనమెట్ట, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, టేకి, మాచర, నాగులచెరువు, వాకతిప్ప, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు, ర్యాలీలతో జయంతి వేడుకలు సందడిగా సాగాయి. జై భీమ్ నినాదాలు మార్మోగాయి. వెదురుమూడిలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో సంఘం రాష్ట్ర నాయకుడు డీవీ రాఘవులు అంబేడ్కర్ కృషిని వివరించారు.



మండపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



పసలపూడిలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న రైసుమిల్లర్ల సంఘం అధ్యక్షుడు వీరభద్రారెడ్డి



కపిలేశ్వరపురంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరుల నివాళి

అలుపెరగని ఉత్సాహంతో..



గొల్లపాలెంలో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు పంచుతూ ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న గృహసారథులు, పార్టీ నాయకులు



అముజూరులో సంక్షేమాన్ని వివరించి కరపత్రాన్ని అందిస్తున్న పార్టీ నాయకులు

కె.గంగవరం: సీఎం జగన్ నాలుగేళ్ల పాలనలో నవరత్నాల ద్వారా అందించిన సంక్షేమ సమాచారాన్ని జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు ఇంటింటికీ ప్రచారంతో అలుపెరగని ఉత్సాహంతో పనిచేస్తున్నారు. నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ప్రజల ముందుకు నమ్మకం, ధైర్యంతో వెళ్తున్నామన్నామని వారు చెబుతున్నారు. గృహసారథులు, వాలంటీర్లు, కన్వీనర్లతో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమాన్ని వివరించి సర్వే వివరాలను నమోదు చేసుకుని స్టిక్కర్లు అంటించారు. అముజూరులో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పెంకే రవిచంద్ర, గెద్దాడ సతీష్, మేడిశెట్టి శ్రీనివాస్, నానాపరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొని పథకాలను ప్రజలకు వివరించి వారి అనుమతితో ఇంటికి స్టిక్కర్లు అంటించారు.

కాజులూరులో..

కాజులూరు: సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనలో గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు అన్నారు. శుక్రవారం గొల్లపాలెం శివారు చీకట్లవారిపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఇంటింటికీ వెళ్లి 'నాడు-నేడు' ప్రభుత్వ పాలనలో వ్యత్యాసాలను వివరిస్తూ పార్టీ నుంచి వచ్చిన ప్రశ్నపత్రంలోని ఐదు ప్రశ్నలకు జవాబులు రాబడుతూ ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. స్టిక్కర్లు, కరపత్రాలు పంచారు. మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతున్న తమకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కార్యక్రమాల్లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబురావు, స్థానిక జెడ్పీ హైస్కూల్ పీఎంసీ చైర్మన్ మాత నాగరాజు, పార్టీ నాయకులు తోట కృష్ణ, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం జగనన్న అంటున్న ప్రజలు

రామచంద్రపురం రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేశాం..మద్దతివ్వండి అంటూ నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మా నమ్మకం జగనన్న అంటూ వారు వైఎస్సార్ సీపీ శ్రేణులకు తెలియజేస్తుండటంతో పార్టీ నాయకులు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. సీఎం జగన్‌పై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అభివృద్ధే లక్ష్యంగా జగన్ పాలన


- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- మెర్నిపాడులో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మండపేట: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని మెర్నిపాడులో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ తోట ప్రారంభించారు. సర్పంచ్ గారపాటి సౌజన్య, వైఎస్సార్ సీపీ నాయకుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ పర్యటనలో జెడ్పీటీసీ సభ్యురాలు కుడుపూడి భవాని, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీటీసీ సభ్యులు అద్దాల శ్రీదేవి పాల్గొన్నారు. బీసీ కాలనీలో రూ.17.10 లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మించిన నాలుగు సీసీ రహదారులు, 3 డ్రైన్లు, రూ.25 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సచివాలయ భవనం, ఆర్‌బీకే గోదాములను ప్రారంభించారు. గారపాటి నాగేశ్వరరావు, లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సమకూర్చిన రూ.లక్ష, ప్రభుత్వ నిధులు 1.70 లక్షలతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ షెల్టర్‌లను ఎమ్మెల్సీ తోట ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్ గారపాటి సౌజన్య, అశోక్‌కుమార్‌లను ఎమ్మెల్సీ తోట అభినందించారు. తమ గ్రామానికి నిధులను మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్సీ తోటకు సర్పంచ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, సర్పంచులు వరద చక్రవర్తి, ఎంపీటీసీ సభ్యులు అద్దాల శ్రీదేవి, ఉప సర్పంచ్ యనమదల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముత్యాల పెద్దబ్బు, పంపన బుల్లియ్య, చల్లా మోహన్, వల్లూరి చిన్నబాబు, కొప్పిరెడ్డి ప్రసాద్, చీటికిన వీర్రాజు, ఎంపీడీఓ అయిదం రాజు, కార్యదర్శి వర్మ, వీఆర్వో బి.రామకృష్ణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



మెర్నిపాడులో అంబేడ్కర్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

ఏరువాక సాగారో..



మాచవరంలో దుక్కుదున్నుతున్న రైతులు

అంబాజీపేట: ఏరువాక సాగారో రన్నో.. చిన్నన్న.. అనే పాట నానుడిని ప్రస్తుతం కోనసీమ కొబ్బరితోటల్లో గుర్తు చేస్తుంది. సంప్రదాయబద్ధంగా ఎడ్లు, నాగలి ఉపయోగించి తమ తమ కొబ్బరి, అరటి, కోకో, వరి చేలల్లో దుక్కు దున్నుతున్నారు. పూర్వం నుంచి రైతులు తమ కొబ్బరి తోటలను, వరిచేలను దున్నేందుకు ఎడ్లు, నాగలిని ప్రస్తుత కాలంలోనూ వాడుతున్నారు. పశు పోషణ కష్టం కావడం, నిర్వహణ వ్యయాలు ఎక్కువైనప్పటికీ ఏరువాక చేసిన సాగు ఎంతో లాభదాయకమని రైతులు చెబుతున్నారు. రోజుకు రూ.1000లు వంతు అద్దె ప్రాతిపదికన ఏరువాకను కొంత మంది రైతులు ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వానికి విశేష ఆదరణ లభిస్తోంది

మండపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ పరిశీలకురాలు రాగిరెడ్డి చంద్రకళా దీప్తి అన్నారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలను అధ్యయనం చేయడంలోనూ, వాటిని పరిష్కరించడంలోనూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కృషి ప్రశంసనీయమన్నారు. పట్టణంలోని 27, 28 వార్డుల్లో శుక్రవారం కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, మొండి భవానీల ఆధ్వర్యంలో నిర్వహించిన మా భవిష్యత్ నువ్వే జగన్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణితో కలిసి ముఖ్య అతిథిగా చంద్రకళా దీప్తి హాజరయ్యారు. తమకు సంక్షేమ పథకాలు ద్వారా ప్రభుత్వ లబ్ధి అందుతుందని పట్టణ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. వారి సమ్మతిపై మా నమ్మకం నువ్వే జగన్ అని రాసి ఉన్న స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సయ్యద్ రబ్బానీ, కౌన్సిలర్లు పోతంశెట్టి వరప్రసాద్, చిట్టూరి సతీష్, కొవ్వాడ బేబీ, బొక్కా సరస్వతి, శెట్టి కళ్యాణి, షేక్ అండ్ షేక్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు పాల్గొన్నారు.

మండపేట పట్టణ ఎస్సై అశోక్‌కు పురస్కారం



అశోక్

మండపేట: శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి చేసిన మండపేట పట్టణ ఎస్సై శ్రీ ఎం.అశోక్‌ను సేవా పురస్కారం వరించింది. జిల్లా నుంచి ఎస్సై అశోక్‌ను ఎంపిక చేశారు. త్వరలో అవార్డును అందుకోనున్నారు. ఆయనకు సీఐ శివగణేష్, పట్టణ అదనపు ఎస్సై కె.అప్పారావు, పోలీస్ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కానిస్టేబుల్ శ్రీధర్‌కు ఉత్తమ సేవా పతకం



శ్రీధర్

రామచంద్రపురం: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోర్టు కానిస్టేబుల్ మారెళ్ల శ్రీధర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులకు వివరాలను వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ జాతీయ లోక్‌అదాలత్ ద్వారా ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేశారు. శ్రీధర్ చేసిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఈ ఉత్తమ సేవా పతకం లభించిందన్నారు. ఈ మేరకు డీఎస్పీ బాలచంద్రారెడ్డి, సీఐ దుర్గారావు, ఎస్సై డి.సురేష్ బాబు శ్రీధర్‌కు అభినందనలు తెలియజేశారు.

ఇఫ్తార్ విందు

రామచంద్రపురం రూరల్: మండలంలోని వెలంపాలెం షాబాజియా మసీదులో శుక్రవారం జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు కడలి ఈశ్వరి, ముత్యాల శ్రీజయలక్ష్మి, మసీదు కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఫాజిల్ అజారుద్దీన్, కార్యదర్శి బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.